# వృశ్చికలగ్నంలో పెళ్లి

రామంపెళ్లి ఆరోజు ఉదయం జరుగుతుంది. వాడి వివాహసందర్భంలో కానుకగా యిద్దామని తెచ్చిన గడియారం టేబులుమీద మెరసిపోతూంది. ఇంక ఆట్టేవ్యవధి లేదు. గోపాలం, సుబ్రహ్మణ్యం రాగానే ముగ్గురం కలిసి బయలుదేరటం మా ప్రోగ్రాం. బయట వానకురుస్తుండటంచేత రెయిను బూట్లు తొడుక్కుని వెళదామని గోడ మూలలోనున్న బూట్లని యివతలకి లాగి పెద్దగా వుకేక పెట్టి క్రిందపడవేశాను.

గోడను అంటి పెట్టుకొని పెద్ద తేలు! నల్లగా నిగనిగ లాడుతూ వంకరతిరిగిన పెద్దతోక చివరనున్న కొండిచూడగానే పైప్రాణాలు పైకెగసిపోయినాయి. మూరు మాటలేక దాన్ని పరీక్షిస్తూ అలాగేవుండి పోయాను.

ఇంతలో "ఇంకా వెళ్లలేదండీ"! అంటూ మా శ్రీమతి అక్కడికివిచ్చేసింది. చెదరి పోయిన ధైర్యాన్ని సాధ్యమైనంతవరకు కూడగట్టుకొని అటుచూడు" అని ధీమాతో అన్నాను. ఆవిడ దాన్ని చూసింది! ముఖాన్ని చేతులతో కప్పుకొని వేళ్ల సందులగుండా చూసింది! వెనక్కి వెనక్కి వెళ్లి గోడనుగుద్దుకుంది!

"దాన్నక్కడి నుంచి తీసేయాలి!" అన్నాను.

"అయితే వెంటనే ఆపని చేయండి" అంది.

"ముందరదాన్ని చంపాలి"

"చంపడి"

"ఎల్లా"

"చెప్పు తీసుకుని కొట్టండి!"

"అదేదో నువ్వే చెయ్యి"

"మీరు మగవారు!"

"నువ్వు ఆడదానివి! మగవారితో బాటు సమానహక్కులు కావాలని గోలచేయటమేగాని, అవసరమొచ్చినప్పుడు మీశక్తి సామర్థ్యలను ప్రదర్శించలేరు!" అన్నాను.

"మీరు మహ ప్రదర్శించారులెండి! అయినా తేలు నెదురుగుండా పెట్టుకొని ఈ వాదనేమిటి! త్వరగా చంపండి!" అంది.

ఇంక తప్పదనుకుని లేనిధైర్యాన్ని తెచ్చుకుని, ఒకడుగు ముందుకు వేసి క్రిందకువంగి చప్పుడు కాకుండా, చెప్పవెనకభాగంకేసి నా కుడిచేతిని చాపి అకస్మాత్తుగా వెనక్కి ఒక్క గెంతు గెంతాను! గెంతిన దూరం నాలుగడుగులకు తక్కువుండదు!

"ఏంజరిగిందండీ!" అని మా ఆవిడ ప్రశ్నించింది.

చెమట పట్టినముఖాన్ని తుడుచుకుంటూ "అది కదిలింది!" అన్నాను.

"చెప్పా?"

"కాదు! తేలు!"

"లేదు కదలలేదు. నేను చూస్తూనే వున్నానుగా! మీరూహించారు అంతే. ఆలస్యం చెయ్యక చంపండి బాబూ!" అన్నదావిడ.

"గోడమూలలో నక్కివున్న ఆ తేలుని చెప్పుతో కొట్టటానికి ప్రయత్నించటం చాలా తెలివి తక్కువ. అసలు దానికి దెబ్బ ఎలా తగులుతుంది?" అన్నాను.

"అయితే మీరు దానిని చంపబోరన్నమాట!"

"నా తరంగాదు గదా......"

ఇంతలో "నీ తరమైంది అంటూ ఒక టేడిసింది టోయి ఎప్పుడైనా" అంటూ ప్రత్యక్షమయ్యాడు గోపాలం!

"ఏమిటి సంగతి!" అడిగాడు.

"పెద్ద తేలొచ్చింది!" అన్నాను.

"ఎక్కడ!" ప్రపంచ పోటీలలో కూడా ఎప్పుడూ కనీ వినీ ఎరుగని హైజంపు చేశాడు!

"అదుగో చూడు!" చూపించాను.

"అబ్బ! ఎంత పెద్ద తేలు! ఎంత సేపటినుండీ వుంది!" అడిగాడు.

"షుమారు అరగంటనుండీ" అన్నాను.

"మరయితే దాన్ని ఎందుకు చంపలేదు?"

"దాన్ని ప్రేమించాను!"

"సరేలే ఏమైనా దాన్ని చెప్పు తీసుకుకొట్టటం అసాధ్యం. గోడ మూలలో వుండటం చేత చెప్పు దెబ్బ తగలదు" అన్నాడు.

"చూశావుటే!" అని శ్రీమతికేసి



విజయగర్వంతో చూశాను. ఆవిడ నాకేసి చురచుర చూసింది"

"నాకొక కర్ర కావాలి!"

"మా ఇంట్లో లేదు!"

"అమెరికావాండ్లకు హైడ్రోజను బాంబువుంది. మీ ఇంట్లో చిన్న కర్రగూడా లేద —— క్కింటి వాళ్ల నడిగి తీసుకురా!"

"మాకు వాళ్లకి మాటల్లేవు! పిల్లవాళ్లు రోడ్డు ఖరాబు చేయడం విషయంలో మాకు వాళ్ళకి సివిల్ వార్ జరిగింది"

"ఏడిసినట్టేవుంది! పోనీ వెదురు గడవుందా?"

"వెదురుగడను పోలిన వస్తువు కూడా ఏదీ లేదు!"

"విచారించవలసిన విషయమే! నువ్వు వెంటనే బజారుకుపోయి మేదరకొట్టుకు వెళ్ళి ఒకగడ కొనుక్కురా ఇనుపకొట్ల కెదురుగుండా గోడవాపు ప్రక్కనే ఒకటుంది. వెళ్ళికి లేటవుతోంది త్వరగా రావాలి."

వాడి ఆజ్ఞప్రకారం పొడుగాటి గడనొకదానిని ఇంటికి తీసుకొచ్చాను. జాగ్రత్తగా గదిలోకి పట్టుకు వస్తూండగానే గోపాలం నా చేతిలోంచి దాన్ని లాక్కున్నాడు వెంటనే దానిని నిలబెట్టాడు. గదిమధ్యలో వ్రేలాడుతున్న విద్యుద్దీపం పగిలింది పగిలిన లైటును రక్షిద్దామనే ఉద్దేశంతో వాడు గడ పైభాగాన్ని నెమ్మదిగా వంచాడు. మొదలు పైకిలేచి గోడనివున్న గడియారాన్ని ముక్కలు చేసింది. ఏమిజరిగిందో చూతామని కుతూహలంతో గడతోసహా చుట్టూ తిరిగాడు ఆ గడ మా శ్రీమతికి తగిలి నా రొమ్మును తాకి చివరకు బల్లపై పెట్టివున్న, పెళ్లి కానుక కొనమై తెచ్చిన, గడియారాన్ని పప్పు పప్పుచేసి తనయాత్ర ముగించింది! నాకు ఒళ్లుమండింది. గోపాలంగాడి చేతిలోనుంచి గడను లాక్కుని గోడకానించాను వాణ్ణి మింగేద్దామన్నంతకోపం వచ్చింది!

"ఏం జరిగిందేమిటి?" అంటూ సిద్ధమయ్యాడు మా సుబ్రహ్మణ్యం.

"నీ మొహం!" అన్నాను.

# అర్ధరాత్రి హత్య

"ఇదేనాండీ రంగయ్యగారి భవనం?" అని ప్రశ్నించాడు ఆయువకుడు.

"అవునండి. ఇదేనండి" అని జవాబిచ్చాడు అరుగుపైన కూర్చొని ఉన్న రంగయ్యశెట్టి.

"నేను యీ ఊరికి క్రొత్తగా వచ్చానండి. ఇల్లుకొరకు వెతుకుతున్నాను" అన్నాడు.

ఆఊరిలో రంగయ్యశెట్టిది పెద్ద భవంతి. ఆయన ఆ భవనంలో ఒక ప్రక్కభాగంలో ఉండి మిగిలిన భవనం అద్దెకు యిస్తుండేవాడు. భవనం అన్ని హంగులతో కలకలలాడుతున్నది. కాని అద్దెమాత్రం చాలా ఎక్కువ చెప్పేవాడు. అద్దె ఎక్కువ మూలంగా శెట్టి భవనంలోనికి ఎవరూ అద్దెకు దిగేవారు కాదు. రంగయ్యశెట్టి బెంగపెట్టుకున్నాడు ...... ఇన్నాళ్లకు మళ్లా తన యింటిలో అద్దెకు దిగుటకు వచ్చేరని తెలవగానే ఆనందం పట్టలేకపోయాడు. ఆ యువకుడి పేరు రామారావు. అతడు ఊరంతా మంచియిల్లుకోసం తిరిగాడు. కాని మంచిఇల్లు ఎక్కడా దొరకలేదు. రంగయ్యశెట్టి యిల్లు చూచి చాలా సంతోషించాడు రామారావు. రంగయ్య చెప్పిన

## కె. పి. రావు

ఎక్కువ అద్దెకు కూడ ఒప్పుకొన్నాడు. రామారావు యింటికి అడ్వాన్సు యిచ్చి రెండు రోజులలో భార్యను తీసుకొనివచ్చి యింటిలో ప్రవేశిస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

రెండు రోజులు గడచిన తరువాత రామారావు భార్యను తీసుకొని వచ్చి యింటిలో ప్రవేశించాడు. భార్య స్వభావం భర్త స్వభావం పరస్పర విరుద్ధమైనవి. వారిద్దరు ప్రతీ చిన్న విషయానికి దెబ్బలాడుకొనేవారు ఒకరు తూర్పు అంటె మరొకరు పడమర అంటారు.

రంగయ్యశెట్టి వీరి తగువులు తీర్చలేకపోయేవాడు. రాక రాక వీళ్లు యింటిలో అద్దెకు దిగారు. వీళ్లుపోతే యింత అద్దె యిచ్చేవారు మరి దొరకరని రంగయ్య ఆరాటం.

"ఏమండీ రామారావుగారూ మీరు యిలాగ ప్రతివిషయానికి ఆడవాళ్ళతో పోట్లాడుతుంటే ఎట్లానండి? మనం మగవాళ్ళం ఏదో విధంగా సర్దుకు పోవాలిగాని" అని రామారావుకు నచ్చచెప్పపోయేవాడు.

కాని రామారావు యివి ఏమీ వినేవాడు కాడు. ఇలా కాదని రంగయ్యశెట్టి సుశీలకు నచ్చచెప్పబోయాడీవిధంగా - "చూడమ్మా! ప్రతీవిషయాని కిట్లా దెబ్బలాడుతే ఎట్లా సంసారంచేస్తావమ్మా? చూచి చూడనట్లు తప్పుకొని పోవాలికాని" అని.

సుశీల యిది విని "మీకు తెలియదులెండి. యీయనకు తనపంతమే నెగ్గవలెనని గర్వం. నేనేనా అంత తక్కువదాన్ని" అనేది.

రామారావు సుశీలలమధ్య దెబ్బలాట జరుగనిరోజు లేదు. వీళ్ళ దెబ్బలాటల వలన ఆ వీధిలోనివారికి

---

## వృశ్చిక లగ్నంలో పెళ్లి

కోపంతో గోడమూలను వున్న తేలుని చూపించాడు గోపాలం.

సుబ్రహ్మణ్యం కీటక భీకరుడు! చిన్నప్పటినుంచీ తేళ్లను, పాములను చంపటం వాడికి సరదా! ధైర్యంగా ముందుకు నడిచాడు. తేలుని సమీపించి, వంగి, బాగా పరీక్షించాడు. కుడికాలు బూటుతో దాన్ని కదిపి క్రిందపడవేశాడు. అటూ యిటూ కదిపి చూశాడు. వెనక్కి తిరిగిఅన్నాడు.

"మ్యునిసిపాలిటీ వాళ్ల చేత ఈమధ్య ఇంట్లో "స్ప్రియింగ్" చేయించారా ?"

"అవును! నిన్ననే!" అన్నాను.

"మరి చెప్పవేం! ఆ తేలు చచ్చిపోయింది!"

అప్పటికి ప్రాణం కుదటపడింది. ఒక నిట్టూర్పు విడిచి ముహూర్తం మించకుండా పెళ్లికి చేరుకున్నాము. ★